01ATP22_01ATP22.qxd 02-08-2026 PM 10:21 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 03 ఆగస్టు 2026 పేజీలు : 04

# పాఠశాలల్లో ఆరుబయటే వంట...!

- గ్యాస్ మీద కాకుండా కట్టెల మీద వంట చేస్తున్న వర్కర్లు
- కట్టెల మీద చేయడం వలన పొగతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు
- వంట చేసే సమయంలో హెడ్ క్యాప్, ఆప్రాన్, బ్లౌజులు ధరించని పరిస్థితి
- తెలిసినా పట్టించుకోని హెచ్‌ఎంలు, ఎంఈఓ2లు, ఎండిఎం విభాగం అధికారులు



అనంతపురం రూరల్ మండలం సిండికేట్ నగర్ జెడ్పిహెచ్ఎస్ లో ఆరుబయట కట్టెల పొయ్యి మీద మీదవంట చేస్తున్న వర్కర్లు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త**

**ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు అందించే పౌష్టిక ఆహారం ఆరు బయటే చేస్తున్నారు. దీంతో పొగ తరగతి గదుల్లోకి రావడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం ఆయా పాఠశాలల హెచ్ఎం లకు, ఆయా మండల ఎంఈఓ2 లకు, ఎండిఎం విభాగం అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.**

అనంతపురం జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 1249 , ప్రాథమికోన్నత పాఠశాలలు 63, ఉన్నత పాఠశాలలు 363, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 23 ఉన్నాయి. ఇందులో ఒకటో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు 1,67,434 మంది పేద విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులందరికీ డొక్కా



అనంతపురం పాపంపేట జెడ్పిహెచ్ఎస్, మోడల్ ప్రైమరీ స్కూల్ లో కట్టెల పొయ్యి మీద వంట చేస్తున్న వర్కర్

సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం (ఎండిఎం) ను అమలు చేస్తున్నారు. ఇందుకు ప్రత్యేక మెనూ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 125 పాఠశాలలకు ఎన్జీవో సంస్థలు భోజనం సరఫరా చేస్తున్నాయి. ఇక మిగిలిన అన్ని పాఠశాలల్లో ఎండిఎం ఏజెన్సీ నిర్వాహకులు పాఠశాలల్లోనే వంట తయారు చేసి అందిస్తున్నారు. ఇక మిగిలిన అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గ్యాస్ ద్వారా భోజనం తయారు చేయాలని, వంట తయారు చేసే సమయంలో తీసుకోవలసిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ నిబంధన ఉంది. మధ్యాహ్న భోజనం పర్యవేక్షణ చేయడానికి ఎంఈఓ2 లకు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. అలాగే ఆయా పాఠశాలల హెచ్ఎంలు కూడా పర్యవేక్షణ చేయాల్సి ఉంది. కానీ చాలా పాఠశాలల్లో గ్యాస్ మీద కాకుండా వంట కట్టెల పొయ్యి మీద ఆరుబయటే చేస్తున్నారు. అదేవిధంగా పలు సంస్థల ద్వారా భోజనం తయారుచేసి పాఠశాలలకు సరఫరా చేస్తున్న పాఠశాలలో కూడా కోడిగుడ్లను కట్టెల పొయ్యి మీదనే ఉడికేస్తున్నారు. దీంతో పొగ కిటికీలు, డోర్ల ద్వారా తరగతి గదుల్లోకి వెళ్లడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అందులో ఉదాహరణకు అనంతపురం రూరల్ మండలం సిండికేట్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాలలకు వంటగది ఉన్నప్పటికీ ఆరు బయటే వంట చేస్తున్నారు. అలాగే జిల్లా కేంద్రంలో కళ్యాణదుర్గం రోడ్డులో పాపంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పక్కనే ఉన్న ఆదర్శ మండల ప్రాథమిక పాఠశాలలకు రెండిటికీ కలిపి ఒకే వంటగదిలోనే కట్టెల పొయ్యి మీద వంట తయారు చేస్తున్నారు. అక్కడ వంట తయారు చేస్తున్న ఏజెన్సీ వర్కర్లు కూడా హెడ్ క్యాప్, ఆప్రాన్, బ్లౌజులు వేసుకోవడం లేదు. ఇలా ఆరుబయట వంట కట్టెల పొయ్యి మీద వంట తయారు చేయడం వలన వచ్చే పొగ వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా ఆరుబయట చేయడం వలన దమ్ము ధూళి చెట్ల ఆకులు కూడా పడే అవకాశం ఉంది. జిల్లా కేంద్రంలోని ఈ రెండు పాఠశాలల్లో, జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న మరో పాఠశాలల్లోనే పరిస్థితి ఇలా ఉందంటే.... ఇక దూర ప్రాంతంలోని పాఠశాలల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ప్రతిరోజు గ్యాస్ మీద కాకుండా కట్టెల పొయ్యి మీద మీద ఆరుబయట వంట చేస్తున్న విషయం ఆయా పాఠశాలల హెచ్ఎం లకు, తనిఖీలు కి వెళ్లే ఎంఈఓ లకు, ఎండిఎం విభాగం అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వర్కర్లు మాత్రమే తమకు ప్రభుత్వం ఇచ్చే బిల్లులు సరిపోవడం లేదని, గ్యాస్ మీద వంట చేస్తే గ్యాస్ కు సబ్సిడీ రావడంలేదని, గ్యాస్ కూడా ఏజెన్సీ వాళ్ళు సరఫరా చేయడం లేదని వాపోతున్నారు. అయితే దీనిపైన ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

### కట్టెల పొయ్యి మీద వంట చేయకూడదు : ఇన్ ఛార్జ్ డీఈఓ శ్రీనివాసరావు

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంను గ్యాస్ మీద తయారు చేయాలని ప్రభుత్వ నిబంధన ఉంది. వంట తయారు చేసే ఏజెన్సీ వర్కర్లు కూడా హెడ్ క్యాప్,ఆప్రాన్, బ్లౌజులు వేసుకోవాలి. ఈ నిబంధనలు ఖచ్చితంగా అమలు అయ్యేలా ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఎంఈఓ 2 లు పర్యవేక్షణ చేయాలి. దీనిపైన చాలా ఫిర్యాదులు వస్తున్నాయి. ఇకనుంచి నిబంధనల ప్రకారం గా వంట తయారు చేసేలా చర్యలు తీసుకుంటాం.

# కమ్ముకుంటున్న మేఘాలు... కరుణించని వరుణుడు...!

- చినుకు జాడలేక... ఎండిపోతున్న పంటలు.. - ఆకాశం వైపు ఆశ రైతన్నకు నిరాశే



**ధర్మవరం రూరల్ ఆగస్టు 2 ప్రభాతవార్త**

ఆకాశం వైపు ఆశగా చూస్తున్న కళ్లకు మేఘాలు కనిపిస్తున్నాయి.. కానీ చినుకు మాత్రం పడడం లేదు. వర్షం కోసం రోజూ ఎదురు చూస్తున్న రైతన్నకు నిరాశే మిగులుతోంది. కురవాల్సిన సమయంలో వానలు ముఖం చాటేయడంతో కరువు ఛాయలు ముసురుకుంటున్నాయి. ఎన్నో ఆశలతో సాగు చేసిన పంటలు కళ్ల ముందే ఎండిపోతుండగా, వాటిని కాపాడేందుకు ఆధారమైన బోరు బావులు కూడా అడుగంటిపోవడంతో అన్నదాత గుండెల్లో ఆవేదన మిన్నంటుతోంది. ధర్మవరం ప్రాంతంలో బత్తాయి, అరటి, బొప్పాయి వంటి దీర్ఘకాలిక ఉద్యాన పంటలతో పాటు ఖరీఫ్ సాగులో వేరుశనగ, చిరుధాన్యపు పంటలు సాగు చేసిన రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ పంటలకు నిరంతర నీటి అవసరం ఉండటంతో బోరు బావులపై ఆధారపడుతున్నారు. అయితే భూగర్భ జలాలు రోజురోజుకూ తగ్గిపోవడంతో బోర్లు ఎండిపోతున్నాయి. దీంతో లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన తోటలు వాడిపోతుండటాన్ని చూసి రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.

### చేసిన అప్పులు ఎలా తీర్చాలి..?

పంటలు పండితే అప్పులు తీరుతాయని, పిల్లల చదువులు సాగుతాయని, కుటుంబం గట్టెక్కుతుందని కలలు కన్న రైతన్నకు ఇప్పుడు అప్పులే భారంగా మారాయి. వడ్డీకి తీసుకున్న డబ్బులు ఎలా చెల్లించాలనే ఆందోళన ఒకవైపు.. పంటను ఎలా కాపాడుకోవాలనే తపన మరోవైపు వెంటాడుతోంది. రోజూ తోటలోకి వెళ్లి ఎండిపోతున్న చెట్లను చూసి నిస్సహాయంగా వెనుదిరుగుతున్నారు. వ్యవసాయం ఒక



జీవనాధారం మాత్రమే కాదు.. లక్షలాది కుటుంబాలకు ఆశాకిరణం. అలాంటి రైతు ఇబ్బందుల్లో ఉంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మొత్తం దెబ్బతింటుంది. కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని రైతులు కోరుతున్నారు. పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించడంతో పాటు, సాగునీటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, రుణాల రీషెడ్యూల్, వడ్డీ మాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ వంటి ఉపశమన చర్యలు చేపట్టాలని రైతాంగం కోరుతుంది.

### వాడిపోతున్న పంటలు..రైతు మనసూ బీటలు వారుతుంది..

"పొలంలో పచ్చదనం కనిపిస్తే రైతు ముఖంలో చిరునవ్వు కనిపిస్తుంది. అదే పంట ఎండిపోతే... నేల మాత్రమే కాదు, రైతు మనసూ బీటలు వారుతుంది.వాన కోసం ఆకాశం వైపు ఎదురుచూస్తున్న ప్రతి రైతు కళ్లలో ఇప్పుడు ఒక్కటే ప్రార్థన... "వరుణ దేవుడా.. ఒక్కసారి కరుణించు. మా పంటలను, మా బతుకులను కాపాడు.

### పండ్ల తోట సాగు రైతులు కష్టాలే వేరు...

దీర్ఘకాలిక పంటలు సాగు చేసిన పండ్ల తోట సాగు రైతులు కష్టాలు వర్ణనాతీతం. చేతికందిన పంటను సంరక్షించుకోవడానికి రూ.లక్షల వెచ్చించి 500 నుంచి 800 వరకు బోర్లు రిగ్ చేస్తున్నారు. కానీ చుక్క చెమ్మ లేకుండా వట్టి మట్టి వస్తుందని రైతులు వ్యక్తం చేస్తున్నారు. లక్షల నిధులు ఖర్చవుతున్నాయే కానీ చుక్కనీరు కూడా దొరకక ఏళ్ల తరబడి నాటిన మొక్కలు కళ్ళు ఎండిపోతున్నాయని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

### ఎండిపోతున్న వేరుసెనగ

**రైతు బాలకృష్ణ, మల్కాపురం, ధర్మవరం మండలం**



ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురుస్తాయని అప్పు చేసి ఐదు ఎకరాల్లో వేరుశనగ పంట సాగు చేశాను. పంటలో కలుపు తీసే సిద్ధంగా ఉంచాను. జులై మాసం గడిచిపోయి నప్పటికీ చినుకు జాడ లేక వేసిన పంట కళ్ళు ఎదిటే ఎండిపోతుంది. ఈ ఏడాది జీవనం ఎలా గడపాలని ఆలోచనలో పడ్డాము. ప్రభుత్వం తగిన విధంగా ఆదుకోవాలని కోరుతున్నాను.

### ప్రభుత్వం ఆదుకోవాలి

**జంగాలపల్లి పెద్దన్న జిల్లా రైతు సంఘం నాయకుడు ధర్మవరం**



ఈ ఏడాది ప్రకృతి ప్రభావంతో దీర్ఘకాలిక పంటలతో పాటు ప్రస్తుతం సాగు చేసిన ఖరీఫ్ పంటలు కూడా చినుకు కురవక రైతన్న ఆశలు మేఘాల వైపు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో దేశానికి వెన్నెముకగా నిలిచిన రైతన్నను ప్రకృతి ఒడి నుంచి కాపాడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. కావున రైతులకు తగు తగిన విధంగా సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరుతున్నారు.

# వ్యసనాలు వద్దు అంటూ....10 కోట్ల మందితో ప్రతిజ్ఞ అద్భుతం..!!

- మత్తు రహిత యువతే వికసిత్ భారతానికి బలం
- "నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్" కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవితమ్మ
- బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో గోరంట్లలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు





సమావేశంలో పాల్గొన్న మంత్రి సవితమ్మ , జెండా ఊపి ప్రత్యేక వాహనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

**గోరంట్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త**

బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో గోరంట్ల వాసవీ కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన "నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్" మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంక్షేమశాఖమంత్రి సవితమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ దేశాన్ని మత్తు పదార్థాల రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించిన ఈ జాతీయ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ అనే సామాజిక మహమ్మారి నుంచి యువతను కాపాడటం కుటుంబసభ్యులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ యంత్రాంగం అందరి ఉమ్మడిబాధ్యత అనిపేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకోసం దేశవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యువత భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు, క్రీడా కార్యక్రమాలు, వాకథాన్‌లు నిర్వహించడంద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్నిప్రోత్సహించనున్నట్లు తెలిపారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన ర్యాలీలు, చర్చా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం మంత్రి సవితమ్మ విద్యార్థులతో కలిసి మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండడంతో పాటు, వాటి వినియోగాన్ని అరికట్టేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆ 24 మందిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

- 24 మందిపై 6వ తేదీలోపు పోలీసులు చర్యలు తీసుకోవాలి - మున్సిపల్ ఎన్నికల్లో వారు తప్ప ఎవరైనా పోటీ చేసుకోవచ్చు - మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 2 ప్రభాతవార్త**



మీడియాతో మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిలో తన హిట్ లిస్టులో ఉన్న వారిని వదిలిపెట్టే ప్రసక్కే లేదని, వారిపై ఈ నెల 6వ తేదీలోపు పోలీసులు చర్యలు తీసుకోక పోతే టౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేస్తానని మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు జిల్లా వ్యాప్తంగా హీట్ ఎక్కిస్తున్నాయి. స్థానిక నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్‌సిపికి చెందిన 24 మందిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల6లోపు చర్యలు తీసుకోకపోతే తాడిపత్రి పట్టణ పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన చేపడతానని హెచ్చరించారు. అలాగే తమ కుటుంబసభ్యులపై మిగతా 3 లో...

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్
జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 02 ప్రభాతవార్త**

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు మిగతా 3 లో...

# తుంగభద్ర జలాశయంలో నీటి మట్టం 40 టీఎంసీలకు చేరిక



తుంగ జలాశయం నుండి నీరు విడుదల చేసిన దృశ్యం

**బళ్లారి, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

బళ్లారి, కొప్పళ, రాయగడ మరియు విజయనగర జిల్లాలతో సహా మూడు రాష్ట్రాల్లోని 8 జిల్లాలకు జీవనాధారంగా ఉన్న తుంగభద్ర జలాశయంలో నీటి మట్టం 40 టీఎంసీలకు చేరుకుంది. ఆదివారం నాటికి జలాశయంలో నీటి మట్టం 1611.59 అడుగులుగా నమోదైంది. మొత్తం 105.788 టీఎంసీల సామర్థ్యం కలిగిన ఈ జలాశయంలో, ఆదివారం నాటికి 40.805టీఎంసీల నీరు నిల్వ ఉంది. గత 24 గంటల్లో సగటున 25,811 క్యూసెక్కుల నీరు జలాశయంలోకి వచ్చి చేరింది. ప్రస్తుతం 24,468 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా, గత 24 గంటల్లో సగటున 1,195 క్యూసెక్కుల నీరు మాత్రమే బయటకు వదిలారు. గత ఏడాది ఇదే రోజున జలాశయంలో 78.272 టీఎంసీల నీరు ఉండేది. ఈ ఏడాది నీటి నిల్వ కేవలం 40.805 టీఎంసీలుగా ఉంది, ఇది గత ఏడాదితో పోలిస్తే చాలా తక్కువ. తుంగా జలాశయం నుండి అదనపు నీటిని విడుదల చేయడం వల్ల తుంగభద్ర జలాశయంలో నీటి మట్టం భారీగా పెరిగే అవకాశం ఉంది.

# వినియోగదారుల సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులుగా తోట చెన్నప్ప

- అధ్యక్షున్ని సన్మానిస్తున్న జిల్లా సమాఖ్య ప్రతినిధులు



జిల్లా అధ్యక్షులుగా తోట చెన్నప్ప

**అనంతపురం ఆగస్టు 02 ప్రభాతవార్త**

వినియోగదారుల సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షులుగా తోట చెన్నప్పను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఆదివారం స్థానిక జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రంలో ఆర్.శ్రీనివాసులు అధ్యక్షతన జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య జిల్లా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సమాఖ్య రాష్ట్ర చైర్మన్ జి.సురేష్ మాట్లాడుతూ గత జిల్లా అధ్యక్షులు స్వర్గీయ పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి స్వర్గీయ నబీ రసూల్, కోశాధికారి స్వర్గీయ సుబ్రహ్మణ్యం ఒకే సంవత్సరంలో మృతి చెందిన నేపథ్యంలో జిల్లా సమాఖ్యకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు ఈ ఎన్నికలను నిర్వహించినట్లు తెలిపారు.వినియోగదారుల హక్కుల పరిరక్షణ, అవగాహన కార్యక్రమాల విస్తరణ, జిల్లా స్థాయిలో వినియోగదారుల సంఘాల బలోపేతమే సమాఖ్య ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో వినియోగదారుల సంఘాలను మరింత పటిష్టం చేయడానికి రాష్ట్ర కమిటి కృషి చేస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా అనంతపురం జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా తోట చెన్నప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చల్లా కిషోర్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆర్. శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా పి. కృష్ణమూర్తి, చంద్ర మహేష్, రాయల్ కొండ య్య ,కోశాధికారిగా శేషాద్రి, జాయింట్ సెక్రటరీగా హసీన్ వలి, సంయుక్త కార్యదర్శిగా అశ్వత్ రెడ్డితో పాటు వివిధ మండలాలకు చెందిన ప్రతినిధులను కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సమావేశంలో ప్రకటించారు.ఈ సమావేశంలో పలువురు వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

# రోడ్డుకు సమాంతరంగా ఫుట్‌పాత్ ఏర్పాటుతో ప్రయోజనమేంటి..?!

- వాహనాలు పార్కింగ్‌కు తప్ప పాదచారులకు ఉపయోగపడని నూతన ఫుట్‌పాత్
- రోడ్డు కంటే 2,3 ఇంచుల ఎత్తులో ఫుట్‌పాత్ ఏర్పాటు చేయాలంటున్న ప్రజలు
- పాదచారులు సురక్షితంగా రాకపోకలు సాగించేలా ఫుట్‌పాత్ ఏర్పాటుకు వినతి
- రూ.3కోట్ల వ్యయంతో ఉరవకొండ పట్టణంలో కొనసాగుతున్న ఫుట్‌పాత్ పనులు





ఉరవకొండలో నూతనంగా రోడ్డుకు సమాంతరంగా ఫుట్‌పాత్ ఏర్పాటు చేయడంతో ఫుట్‌పాత్‌పై ద్విచక్రవాహనాలు నిలిపిన దృశ్యం , పట్టణాల్లో రోడ్డుకు రెండు మూడించుల ఎత్తులో ఉన్న ఫుట్‌పాత్

**ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త**

రోడ్డుకు సమాంతరంగా ఫుట్‌పాత్ ఏర్పాటు చేయడంవల్ల పాదచారులకు కలిగే ప్రయోజనమేంటన్న ప్రశ్నతలెత్తుతోంది. రోడ్డుకు 2,3ఇంచులఎత్తులో ఫుట్‌పాత్ ఏర్పాటుచేస్తే దానిపైపాదచారులు సురక్షితంగా రాకపోకలు సాగించడానికి వీలుంటుదని అలా కాకుండా రోడ్డుకు సమాంతరంగా ఫుట్‌పాత్ ఏర్పాటు చేయడంవల్ల ఫుట్‌పాత్ వాహనాల పారి ్కంగ్‌కు మాత్రమే ఉపయోగపడుతుందని ప్రజలు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే... ఉరవకొండ పట్టణంలోని బళ్లారి బైపాస్ రోడ్డు మొదలు మల్లేశ్వర సినిమా హాల్ వరకు 1.4 కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా దాదాపు 3 నెలల కాలంగా ఆర్అండ్‌బీశాఖ ఆధ్వర్యంలో పాదచారుల సౌకర్యార్థం 3 కోట్ల రూపాయల వ్యయంతో ఫుట్‌పాత్ ఏర్పాటు పనులు జరుగుతున్న విషయం తెలిసిందే.గత వారం రోజుల నుండి ఫుట్‌పాత్ ఏర్పాటులో భాగంగా ప్రధాన రోడ్డుకు సమాంతరంగా సిమెంటు ఇటుకలు పరుస్తుండటంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌పాత్ అంటే పట్టణాల్లో తరహాలో రోడ్డుకు 2,3 ఇంచుల ఎత్తులో రంగురంగుల ఇటుకలతో అందంగా ఏర్పాటు చేస్తారని అనుకుంటే రోడ్డుకు సమాంతరంగా ఫుట్‌పాత్ ఏర్పాటు చేయడమేంటని ప్రశ ్నస్తున్నారు. నూతన ఫుట్‌పాత్‌పై నుంచి పాదచారులు నడవడానికి వీలులేకుండా ఇంకా సిమెంటు ఇటుకలు పరుస్తుండగానే గతంలో మాదిరిగానే వాహనాల పార్కింగ్ ప్రదేశంగా మారిపోతోందని కొత్తగా కోట్ల రూపాయలు ఖర్చు చేయడంవల్ల పాదచారులకు చేకూరే ప్రయోజనమేంటని ప్రశ్నిస్తున్నారు. పట్టణాల తరహాలో ఫుట్‌పాత్‌ను రోడ్డుకు 2,3 ఇంచుల ఎత్తుతో ఏర్పాటు చేసి అవసరమైన ప్రదేశాల్లో ఇనుమ రెయిలింగ్‌ను ఏర్పాటు చేస్తే పట్టణ ప్రధాన రహదారి అందంగానూ, పాదచారులకు ఉపయోగకరంగానూ ఉండేదంటున్నారు. 2017లో పట్టణంలో జరిగిన ప్రధాన రహదారి విస్తరణ పనుల సమయంలోనే ఫుట్‌పాత్ ఏర్పాటు కావాల్సి ఉండగా ఆలస్యంగా దాదాపు 10 సంవత్సరాల తరువాత ఫుట్‌పాత్‌కు ఏర్పాటుకు మోక్షం లభించగా ప్రజల అంచనాలకు వ్యతిరేకంగా పనులు జరుగుతుండటం అందరినీ విస్మయానికి గురి చేస్తోంది.

## ప్రైవేట్ పాఠశాలల నూతన కార్యవర్గం

కుందుర్పి ఆగస్టు 2 ప్రభాతవార్త





కుందుర్పి మండల ప్రైవేట్ పాఠశా ల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎంపిక చేశారు. మండల కేంద్రంలో శ్రీరాధాస్వామి విద్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రైవేట్ పాఠశాలల నూతన అధ్యక్షులుగా భాస్కర్ (శ్రీ రాఘవేంద్ర స్కూల్), ప్రధాన కార్యదర్శిగా టి రాజు (శ్రీ రాధాస్వామి విద్యాలయం) కోశాధికారిగా రాఘవేంద్ర (శివ సాయి స్కూల్) కార్యవర్గ సభ్యులుగా బాలకృష్ణ (శ్రీవేద స్కూల్) కార్యవర్గ సభ్యులలో చన్నరాయప్ప (విద్యా నికేతన్) మంజుల యాదవ్ (భవి ష్య స్కూల్) తిప్పయ్య (శ్రీవాణి స్కూల్)లను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల సమస్యలపై ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి ఎప్పటికప్పుడే పరిష్కరిస్తామని తెలియజేశారు.

## చేనేత సమ్మేళన కరపత్రాలు విడుదల



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం ఆగస్టు 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీయాన్ మాధవ్ గారు అధ్యక్షతన ఆగస్టు 5వ తేదీన విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందుజరుగు చేనేత కార్మికులు ఓబీసీ మోర్చా సమ్మేళనం జరుగు ను. జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ సూచన మేరకు ఆదివారం బ్రహ్మ సముద్రం మండల కేంద్రంలోని మండల అధ్యక్షులు గుడిసె పాతన్న అధ్యక్ష తన చేనేత సమ్మేళనం కరపత్రాలు విడుదల చేయడం జరిగినది ఈ కార్యక్ర మంలో భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీ కురుబ మంజునాథ్ బీజేవైఎం మండల అధ్యక్షులు జి కించప్ప అలాగే మైనార్టీ మో ర్చా సుహేబ్ చేనేత కార్మికులు కార్యకర్తలు పాల్గొని కరపత్రాలు విడుదల చేశారు.

## రాష్ట్ర మైనార్టీ సంయుక్త కార్యదర్శి మక్బుల్ భాష

### వైసిపి బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తా

: మైనార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మక్బుల్ భాష



సన్మానిస్తున్న నూతన రాష్ట్ర మైనార్టీ సంయుక్త కార్యదర్శి

కనేకల్లు ఆగస్టు 02 ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా కనేకల్ మండలానికి చెందిన టైలర్ భాష ఎన్నికయ్యారు. కనేకల్ మండలం కన్వీనర్, అనుబంధ విభాగం అధ్యక్షులు వైఎస్ఆర్సిపి నాయకులు అందరూ కలిసి మెట్టు గోవింద రెడ్డి క్యాంప్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. మక్బూల్ బాషా మాట్లాడుతూ కనేకల్ టౌన్ నందు మైనార్టీని గుర్తించింది వైఎస్ఆర్సిపి పార్టీ, మెట్టు గోవిందరెడ్డి మాత్రమే అని తెలియజేశారు. మైనార్టీ గుర్తించి జిల్లా స్థాయిలో టౌన్ కన్వీనర్ మరికొన్ని విభాగాల్లో మైనార్టీ కి పెద్ద పీఠం వేశారని మైనార్టీ సోదరులంతా కలిసికట్టుగా వైఎస్ఆర్సిపి పార్టీకి, రాయదుర్గం సమన్వయకర్త గౌరవనీయులు మెట్టు గోవిందరెడ్డి అన్నకి. పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని పార్టీ అభివృద్ధికి మా సాయిశక్తిలా తోడ్పడుతామని మరోసారి గౌరవనీయులు మెట్టు గోవిందరెడ్డి అన్న కి ధన్యవాదములు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి నాయకులు మారంపల్లి మారెన్న ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి అజంతుల్లా హళ్లి నాగరా జు వేమన్న మైనారిటీ నాయకులు ఇటుకల నబి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించుకుందాం

### యాదవ సంఘం నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న మండల యాదవ సంఘం నాయకులు

సోమందేపల్లి ఆగస్టు 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని నక్కలగుట్ట ,హంద్రీనీవా కాలువ పక్కన, హిందూపూర్ వెళ్లే రోడ్డు పక్కన వెలిసిన శ్రీకృష్ణుడి గుడి ,కళ్యాణ మండపం నిర్మాణ స్థలములో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామంటూ శ్రీ వేణు మాధవ యాదవ వెల్ఫేర్ సొసైటీ సంగం నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం గుడి ప్రాంగణంలో మండల యాదవ సంఘం నాయకులు సమావేశమై సెప్టెంబర్ 4వ తేదీన శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని కమిటీ తీర్మానించుకోవడం జరిగిందని యాదవ్ సంఘం మండల అధ్యక్షులు జి మహేష్ యాదవ్ తెలియజేశారు కృష్ణాష్టమి వేడుకలకు అందరిని భాగస్వాములు చేసుకొని పెద్ద ఎత్తున ఈ వేడుకలను నిర్వహించుకోవడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకోబోతున్నామని వివరించారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు జి మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్, గౌరవ సలహాదారులు జిపి నరసింహులు యాదవ్, ఉపాధ్యక్షులు అమరప్ప యాదవ్, మాజీ కోశాధికారి ఈశ్వరప్ప యాదవ్, కమిటీ సభ్యులు నాగరాజ్ యాదవ్, జి ఆంజనేయులు యాదవ్, ఉపేంద్ర యాదవ్, ఓబులేష్ యాదవ్, ఆదినారాయణ యాదవ్, మనోహర్ యాదవ్, తదితరులు ఉన్నారు.

## గజమాలతో మంత్రి సవితమ్మను సన్మానించిన...కుమార్ ఫ్యామిలీ

గోరంట్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త



మంత్రిని గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

గోరంట్ల మండల తెలు గుదేశం పార్టీ నాయకులు రెడ్డి చెరువుకట్ట బావయ్య కుమారులు కుమార్ కుటుంబ సభ్యులు మంత్రి సవితమ్మను ఆది వారం గజమాలతో సన్మానించారు. కుమార్ కుటుంబ సభ్యులు గ్రామ చివర ఉన్న అమ్మవారికి మొక్కుబడి పూజలు జరుపుకున్న సందర్భంలో మంత్రి సవితమ్మ ఆ పూజా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదల స్వీకరించారు. ఈ సందర్భంగా కుమార్ మరియు నరేష్ కుటుంబసభ్యులు మంత్రికి ఘన స్వాగతం పలుకుతూ గజమాలతో సన్మానించి బాణాసంచా పేల్చి స్వాగతం పలికారు. అనంతరం కుమార్ నివాసంలో మంత్రి సవితమ్మ తేనీటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థిని ప్రతిభకు.. ప్రోత్సాహక బహుమతి

కంబదూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త



విద్యార్థికి నగదు బహుమతి

విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహిస్తూ సామాజిక బాధ్యతను చాటుతున్న కంబదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1986-87 విద్యాసంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థుల మిత్రబృందం మరోసారి ఆదర్శంగా నిలిచింది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని కుమారి దివ్య కు ఆదివారం రూ.10 వేల నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేసి అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రతి సంవత్సరం గుర్తించి ప్రోత్సహించడం ద్వారా చదువుపై మరింత ఆసక్తి పెంపొందించడమే తమ లక్ష్యమని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా విద్యార్థులకు అండగా నిలుస్తూ విద్యాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తున్న రవి మిత్రబృందం సేవలను పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ట్యూషన్ మాస్టర్ రామాంజినేయులు, మెడికల్ స్టోర్ రవి, మిత్రబృందం సభ్యులు నాగభూషణ, సికిందర్, మారుతి కాన్వెంట్ కరస్పాండెంట్ సురేంద్ర, ఉపాధ్యాయుడు హనుమంత రాయుడు, హైస్కూల్ కమిటీ ఛైర్మన్ రాజు పాల్గొన్నారు.

## టెట్ శిక్షణతో పాటు విద్యా వ్యవస్థలో సమూల మార్పులు అవసరం

- జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గేయానంద్



ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

కళ్యాణదుర్గం, ఆగస్టు 2 ప్రభాతవార్త

స్థానిక నార్త్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత టెట్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జన విజ్ఞాన



టెట్ పరీక్ష మెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గేయానంద్ మాట్లాడుతూ, టెట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత ఉపాధ్యాయుల బోధనలో నాణ్యమైన మార్పు కనిపించకపోతే ఆ పరీక్ష నిర్వహణ లక్ష్యం ఏమిటనే ప్రశ్న తలెత్తుతుందని అన్నారు. టెట్ అనేది కేవలం అర్హత పరీక్షగా కాకుండా విద్యా నాణ్యతను పెంపొందించే సాధనంగా మారాలని సూచించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే అంశాలకు విద్యా విధానంలో ప్రాధాన్యం కల్పించాలని కోరారు. డార్విన్ వంటి శాస్త్రవేత్తల పరిశోధనలను సైన్స్ పాఠ్యాంశాల నుంచి తొలగించడం వల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానం (Scientific Temper) అభివృద్ధి చెందదని ఆందోళన వ్యక్తం చేశారు. శాస్త్రీయ దృక్పథం లేని విద్య సమాజ అభివృద్ధికి దోహదపడదన్నారు. అదేవిధంగా సాంఘిక శాస్త్రంలో సామాజిక స్పృహ, రాజ్యాంగ విలువలు, సమానత్వం, ప్రజాస్వామ్య భావనలు వంటి అంశాలకు తగిన స్థానం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సమాజానికి ఉపయోగపడే పౌరులను తీర్చిదిద్దాలంటే పాఠ్యాంశాలు కూడా ఆ దిశగా రూపుదిద్దుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న పాత (అవుట్‌డేటెడ్) సిలబస్‌లతో విద్యార్థులను కాలానుగుణ నైపుణ్యాలకు దూరం చేస్తున్నారని విమర్శించారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా సిలబస్‌లను పునరుద్ధరించి, విద్యార్థులను సమర్థులుగా తీర్చిదిద్దే విధంగా విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా అధ్యక్షులు చిత్తప్ప మాట్లాడుతూ, టెట్ అభ్యర్థులకు జన విజ్ఞాన వేదిక అందించిన ఉచిత శిక్షణ మంచి ఫలితాలను ఇస్తోందని తెలిపారు. విద్యా రంగంలో నాణ్యత పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్య క్రమంలో శిక్షణ పొందిన అభ్యర్థులకు అభినందనలు తెలియజేసి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. జన విజ్ఞాన వేదిక నాయకులు, ఉపాధ్యాయులు, టెట్ అభ్యర్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం జిల్లా కార్యవర్గంలో రాయదుర్గం వాసులకు కీలక బాధ్యతలు

రాయదుర్గం ఆగస్టు 2 ప్రభాతవార్త



ఆవుల మనోహర్

యాదవ సంఘం జిల్లా కార్యవర్గంలో రాయదుర్గం వాసులకు సముచిత స్థానం లభించింది. ఆదివారం జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ యాదవ్, రాయదుర్గం నియోజకవర్గ అధ్యక్షుడు బంగి ఉమాశంకర్ యాదవ్, జిల్లా గౌరవాధ్యక్షుడు నరసింహులు యాదవ్ సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆవుల మనోహర్, జిల్లా కార్యదర్శిగా మేకల శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడిగా పరమేశ్వరప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాయదుర్గం వాసులకు కీలక జిల్లా బాధ్యతలు అప్పగించడంపై సంఘం సభ్యుల్లో హర్షం వ్యక్తమవుతోంది. యాదవ సంఘం బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని నూతనంగా ఎంపికైన నాయకులు తెలిపారు. నియోజకవర్గంలో యాదవ సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని ప్రకటించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులకు అన్ని రాజకీయ పార్టీలు సీట్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాదవ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి గొర్రెల మేకలు, పశువుల పెంపకానికి లోన్ లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## లాడ్జీల్లో రికార్డుల నిర్వహణ తప్పనిసరి

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### ధర్మవరంలో లాడ్జీలను తనిఖీ చేసిన పోలీసులు




ఓ లాడ్జీలో రికార్డులను తనిఖీ చేస్తున్న పోలీసులు

ధర్మవరంటౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలోని పలు లాడ్జీల్లో ఆదివారం పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లాడ్జీల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. లాడ్జీల్లో ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు అవకాశం కల్పించినా, అతిథుల వివరాలను సక్రమంగా నమోదు చేయకపోయినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రతి లాడ్జీకి వచ్చే కస్టమర్ నుంచి పూర్తి చిరునామా, ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు కార్డుల వివరాలను తప్పనిసరిగా సేకరించి రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. అలాగే అతిథుల రికార్డులను ఎప్పటికప్పుడు తనిఖీల సమయంలో పోలీసులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని లాడ్జి నిర్వాహకులకు సూచించారు. నిబంధనలను ఉల్లంఘించే లాడ్జీలపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు.

## ఘనంగా టెట్ శిక్షణ తరగతుల ముగింపు




మాట్లాడుతున్న జనజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు చిత్తప్ప

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గత 33 రోజులుగా స్థానిక నార్త్ ప్రైమరీ పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత టెట్ శిక్షణ తరగతులు ఆదివారం ఘనంగా ముగిశాయి. జిల్లా అధ్యక్షుడు కె. చిత్తప్ప అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం. గేయానంద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టెట్ అభ్యర్థులకు ఉచితంగా నాణ్యమైన శిక్షణ, అధ్యయన మెటీరియల్ అందించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఎస్‌జీటీ అభ్యర్థులకు పేపర్1, స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు పేపర్2కు సంబంధించిన అన్ని సబ్జెక్టుల్లో 12 మంది అనుభవజ్ఞులైన నిపుణులు శిక్షణ అందించారని నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజూ 100 మందికి పైగా అభ్యర్థులు హాజరైనట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా శిక్షణ అందించిన సబ్జెక్ట్ నిపుణులను ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బద్దె నాయక్ మెమెంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యావేత్తలు, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా కమ్యూనిటీ డ్రిప్ ఇరిగేషన్ అమలు చేయాలి

- ఆగస్టు 4, 5 తేదీల్లో సిపిఐ బైక్ జాతకు పిలుపు
- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్




విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న సిపిఐ నాయకులు

కళ్యాణదుర్గం, ఆగస్టు 2 ప్రభాతవార్త

తుంగభద్ర ఎగువ కాలువ, శ్రీశైలం-హంద్రీనీవా జలాలను వినియోగించుకొని కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని జీడిపల్లి, ఇతర రిజర్వాయర్ల ఆధారంగా లక్ష ఎకరాలకు మెగా కమ్యూనిటీ డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని అమలు చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కళ్యాణదుర్గంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఉరవకొండ నియోజకవర్గంలో సుమారు 50 వేల ఎకరాలకు కమ్యూనిటీ డ్రిప్ ఇరిగేషన్ అమలు చేస్తున్న ప్రభుత్వం, సాగునీటి కొరత తీవ్రంగా ఉన్న కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని కూడా అదే విధంగా అభివృద్ధి చేయాలని కోరారు. జీడిపల్లి నుంచి కుందుర్పి బ్రాంచ్ కెనాల్‌ను బీటీపీ ప్రాజెక్టుతో అనుసంధానించే పనులు పూర్తిచేయడంలో స్థానిక ఎమ్మెల్యే, కాంట్రాక్టర్‌గా విఫలమయ్యారని వారు విమర్శించారు. అలాగే ఎస్ఆర్‌సీ ప్రాంతంలో సొంత నిధుల పేరుతో వేల క్యూబిక్ మీటర్ల మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు ద్వారా నీరు అందనున్న 114 చెరువుల జాబితాను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. కాలువల నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటికీ తగిన పరిహారం అందలేదని, భూములను ఆన్‌లైన్ రికార్డుల నుంచి తొలగించడం ఆందోళనకరమని పేర్కొన్నారు. కమ్యూనిస్టుల ఉద్యమ ఫలితంగా నిర్మితమైన బీటీపీ, పేరూరు రిజర్వాయర్లకు కృష్ణా జలాలను తరలించాలని కోరారు. పేరూరు రిజర్వాయర్ నుంచి పెన్నా నదిలో నీటిని విడుదల చేయడం ద్వారా కంబదూరు, కళ్యాణదుర్గం మండలాల్లో తాగునీటి సమస్య కొంతవరకు పరిష్కారమవడంతో పాటు భూగర్భ జలాలు కూడా రీఛార్జ్ అవుతాయని తెలిపారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ పరిధిలో ఉన్న 4.4 టీఎంసీల నికర జలాలను కళ్యాణదుర్గం ప్రాంత ప్రాజెక్టులకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తిమ్మసముద్రం ఏపీఐఐసీ భూముల్లో పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, టమోటా, మామిడి వంటి ఉద్యాన పంటల ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలని కోరారు. అలాగే మండల కేంద్రాలు-గ్రామీణ ప్రాంతాలను అనుసంధానించే లింక్ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 4, 5 తేదీల్లో నిర్వహించే సిపిఐ బైక్ జాతను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి ఓంకార్, బ్రహ్మసముద్రం మండల కార్యదర్శి నాగరాజు నాయక్, పట్టణ సహాయ కార్యదర్శులు బుడెన్, సల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటికి టిడిపి ద్వారా విస్తృత ప్రచారం




ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి కన్వీనర్ దృశ్యం

అమరాపురం ఆగస్ట్ 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని గౌడనకుంట గ్రామంలో ఆదివారం 12 వ బూత్ పరిధిలో కార్యక్రమం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మడకశిర నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి కరపత్రికల ద్వారా అందజేసి ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి లోకేష్ ల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి నట్లు వివరించడంతోపాటు ప్రతి ఇంటింటికి వెళ్లి 12వ బూత్ పరిధిలో వంద శాతం పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమం లో మండల టిడిపి కన్వీనర్ ఈ. కృష్ణమూర్తి, పంచాయతీ బూత్ కన్వీనర్ టి. నాగరాజు, బూత్ కన్వీనర్ కె.ఆర్ రామలింగప్ప, డీలర్ నాగరాజు, బూత్ కన్వీనర్ లు అశోక్, నవీన్ కుమార్, కె ఎస్ ఎస్ కమిటి సభ్యులు మహంతేష్, నాగేంద్రప్రసాద్, గౌడనకుంట తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు. డోర్ టు డోర్ కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేసిన 12 వ బూత్ కన్వీనర్ కె.ఆర్ రామేలింగప్పకి మండల టిడిపి కన్వీనర్ కృష్ణమూర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా ముత్యాలమ్మ జాతర



అమ్మవారికి పూజలు చేస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గుత్తి ఆర్ఎస్‌లో వెలసిన ముత్యాలమ్మ జాతర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు బోనాలను, అంబలిని సమర్పించారు. అంతకుమునుపు అమ్మవారికి విశేష సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య

- 148 జయంతిలో సామాజిక కార్యకర్త ఉక్కీసుల గోపాల్



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త

పింగళి వెంకయ్య గొప్ప స్వాతంత్ర్య సమరయోధులని ఆయన రూపొందించిన జాతీయ జండా మాతృభూమి కోసం, భారత స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ పాలకులతో పోరాడటానికి దేశ ప్రజలను ఏకం చేసిందని మేజర్ గ్రామ పంచాయతీ సీనియర్ ఎలక్ట్రీషియన్, సామాజిక కార్యకర్త ఉక్కీసుల గోపాల్ అన్నారు. పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో ఆదివారం జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య 148వ జయంతిను



విద్యార్థులకు తెలియజేస్తున్న సామాజిక కార్యకర్త ఉక్కీసుల గోపాల్

గురుకులం వైస్ ప్రిని స్పాల్ ముంజుల వాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పూజలు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉక్కీసుల గోపాల్ మాట్లాడుతూ కృష్ణా జిల్లా దివి తాలుకా పెద్దకళ్లేపల్లి గ్రామంలో 1878 ఆగస్టు 2వ తేదీన పింగళి హనుమంతరాయుడు, వెంకట రత్నమ్మ దంపతులకు జన్మించిన పింగళి వెంకయ్య చిన్ననాటి నుంచే జాతీయ భావాన్ని పెంపొందించుకొని స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వామి అయ్యారన్నారు. బ్రిటీషు నిరంకుశ పాలకులను దేశం నుండి తరిమికొట్టడానికి అందరినీ ఒక తాటిపైకి తీసుకొని రాగలిగేది ఒక్క జండా మాత్రమేనని మూడు రంగులతో జాతీయ జండాను రూపొందించి జాతి ఐక్యతకు ప్రతీకగా నిలిపారన్నారు. పింగళి వెంకయ్య కీర్తి అజరామరమని ఆయన తెలుగువారు కావడం మనం గర్వించద్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ జయప్రకాష్‌గౌడ్, హౌస్ సర్జన్ సంధ్య, గురుకులం ఉపాధ్యాయినులు సంతోషి కుమారి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల రహిత భారత్ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలి

- నషా ముక్త్ యువ వికసిత్ భారత్ ప్రారంభోత్సంలో ప్రధాని నరేంద్ర మోదీ
- వర్చువల్ సమావేశంలో పాల్గొన్న ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల




వర్చువల్ సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త

మాదక ద్రవ్యాల రహిత భారత దేశం నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. నేషనల్ సర్వీస్ స్కీమ్ ఆధ్వర్యంలో జెన్‌జెడ్ ఎగినెస్ట్ ఆడిక్షన్ నషాముక్త్ యువ వికసిత్ భారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమంను ఆదివారం ప్రారంభించిన ప్రధానమం త్రి ఎంపిక చేసిన దేశంలోని 125 కళాశాలలు, వివిధ సంస్థల ప్రతినిధులతో వర్చువల్‌గా నిర్వహించిన కార్యక్రమంలో ప్రసంగించగా సమావేశంలో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥టి.శైలజా రాణి, వైస్ ప్రిన్సిపాల్ డా॥టి.ఎన్.మస్తానప్ప, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మం త్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రహిత భారత్ నిర్మాణానికిగాను 100 వారాల ప్రత్యేక కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. దేశ పురోగాభివృద్ధికు యువత సహకారం ఎంతో అవసరమని దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందన్నారు. 2047లోపు భారత దేశాన్ని వికసిత్ భారత్‌గా ఎలా మలుచుకోవాలన్న విషయమై దిశా నిర్ధేశం చేశారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యంగా, ఆత్మ విశ్వాసంతో ఎదగాలని పిలుపునిచ్చారు. తాము మాత్రమే కాదు తమ స్నేహితులు, కుటుంబ సభ్యులు కూడా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రధాని ప్రసంగం అనంతరం జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ డా॥టి.శైలజా రాణి మాట్లాడుతూ ప్రధానమంత్రి పిలుపునందుకుకొని కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ ఆధ్వర్యంలో నషా ముక్త్ యువ వికసిత్ భారత్ కార్యక్రమం గురించి విద్యార్థులు విశ్లేషించుకోవాలన్నారు. యువత మంచి లక్ష్యంతో ముందుకు వెళుతూ ఆరోగ్యవంతమైన, బలమైన భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. కళాశాల విద్యార్థులు మణి, ఫరీదా మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణపై తమ అభిప్రాయం వ్యక్తపర్చగా అనంతపురం ఆర్ట్స్ కళాశాలకు చెందిన విద్యార్థి వెంకటసాయి తన నుక్కడ్ నాటక్ (మైమ్) ప్రదర్శనతో విద్యార్థులలో మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా॥టి.ఎన్.మస్తానప్ప, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్లు ఎం.విష్ణుప్రియ, ఎం.సుధాకర్, ఎన్‌సీసీ అధికారి బి.ప్రశాంత్, అధ్యాపకులు అయ్యన్న, సిరాజ్ అలాఖాన్, వెంకటరాముడు, నారాయణస్వామి, జమీలా బీబీ, సుజాత, వెంకటేష్, ఆంజనేయులు, రమేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మోడీపై సానుభూతి కంటే రాష్ట్ర ప్రజల సమస్యలపై మాట్లాడండి పవన్ కళ్యాణ్

### - గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ముందుగా కార్మికులకు న్యాయం చేయాలి - సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్

**అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త బ్యూరో**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జంతర్‌మంతర్‌వద్ద జరిగిన విద్యార్థి-యువజన ఉద్యమాన్ని ప్రస్తావిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై చేసిన వ్యాఖ్యలు తనను ఎంతగానో బాధించాయని చెప్పడం దురదృష్టకరం. ప్రజాస్వామ్యంలో యువత ప్రశ్నించడం నేరం కాదు. ప్రశ్నల వెనుక ఉన్న ఆవేదనను అర్థం చేసుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థ, పరీక్షలనిర్వహణ, నిరుద్యోగం, ప్రజాసమస్యలపై యువత ఆందోళన వ్యక్తంచేస్తుంటే, ఆసమస్యలపై మాట్లాడకుండా కేవలం ప్రధానమంత్రి గురించి మాట్లాడటం రాష్ట్ర ప్రజలు ఆశించిన నాయకత్వం కాదు అని సీఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ పేర్కొన్నారు. ఆదివారం వారు ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. మార్పు కోసం పవన్ కళ్యాణ్‌ను నమ్మిన యువతకు ఇదినిరాశ కలిగించే పరిణామం. గ్రామీణాభివృద్ధిశాఖమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ ముందుగా తన శాఖలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ, శానిటేషన్, వాటర్‌వర్క్స్, స్వచ్ఛభారత్ కార్మికుల జీవితాలను చూడాలి. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే శానిటేషన్ కార్మికుడి శ్రమే పునాది. అలాంటి కార్మికులకు కనీస వేతనాలు లేవు. ఉద్యోగ భద్రత లేదు. నెలల తరబడి వేతనాలు ఆలస్యమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వారి సమస్యలను పరిష్కరించకుండా వేదికలపై అభివృద్ధి ప్రసంగాలు చేయడం వల్ల పేద కార్మికుడి ఆకలి తీరదు. కరోనా సమయంలో పారిశుద్ధ్య కార్మికులను దేశానికి సేవకులుగా కొనియాడారు. కానీ నేడు అదే కార్మికులు గౌరవప్రదమైన వేతనం, సామాజిక భద్రత, భద్రమైన పని పరిస్థితుల కోసం పోరాడాల్సి వస్తోంది. ప్రచారంలో కనిపించిన గౌరవం వారి జీవితాల్లో ఎందుకు కనిపించడం లేదనే ప్రశ్నకు ప్రభుత్వాలు సమాధానం చెప్పాలి. అభివృద్ధి అంటే విమానాశ్రయాలు నిర్మించడం మాత్రమే కాదు. గ్రామాల్లో పని చేసే కార్మికుడికి గౌరవప్రదమైన వేతనం, రైతుకు న్యాయం, యువతకు ఉపాధి, విద్యార్థులకు నమ్మకమైన విద్యావ్యవస్థ కల్పించినప్పుడే అభివృద్ధికి అర్థం ఉంటుంది. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురాని అభివృద్ధి గణాంకాలకే పరిమితమవుతుంది. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం, శ్రమజీవుల హక్కులను కాపాడడం, ప్రశ్నించే యువత గొంతును గౌరవించడం ప్రజాప్రతినిధుల బాధ్యత. విమర్శలనుసహించలేని రాజకీయాలు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తాయి. ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పే రాజకీయాలే ప్రజల విశ్వాసాన్ని గెలుస్తాయి. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ అధికారాన్ని మెప్పించే రాజకీయాలకు బదులుగా ప్రజలకు జవాబుదారిగా వ్యవహరించాలి. గ్రామపంచాయతీ, శానిటేషన్, వాటర్ వర్క్స్, స్వచ్ఛ భారత్ కార్మికులకు వెంటనే కనీస వేతనాలు అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. యువత, విద్యార్థులు, కార్మికులు, రైతులు లేవనెత్తుతున్న సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలి. ప్రజల ఆకాంక్షలను విస్మరించే ఏ ప్రభుత్వానికైనా చివరికి ప్రజలే తీర్పు చెబుతారు.

# కోటంక సుబ్రహ్మణ్యస్వామికి వెండి కిరీటం సమర్పించిన భక్తులు..

**గార్లదిన్నె,ఆగస్టు 02, ప్రభాత వార్త:**



కోటంక శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి వెండి కిరీటాన్ని సమర్పించిన కే. శివయ్య కుటుంబ సభ్యులు..

కోటంక శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి అనంతపురం గ్రామ వాస్తవ్యులు కే. శివయ్య మరియు వారి కుటుంబ సభ్యులు ఆదివారం కోటంక గుంటి క్రింద సుబ్రహ్మణ్య స్వామికి భక్తిశ్రద్ధలతో వెండి కిరీటాన్ని సమర్పించారు. సమర్పించిన కిరీటం తూకం 52 గ్రాములు 480 మిల్లీగ్రాములు కాగా, దీని విలువ రూ.19,500గా ఉందని ఆలయ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా దాతలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యులందరికీ స్వామివారి ఆశీస్సులు లభించాలని పూజలు నిర్వహించారు..

# కల్లూరు ఆర్‌ఎస్ బస్టాండ్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి..

**గార్లదిన్నె, ఆగస్టు 02 ప్రభాతవార్త:**



మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి

కల్లూరు ఆర్‌ఎస్ ఆర్టీసీ బస్టాండ్‌లో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది. బస్టాండ్‌లో వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సంబంధిత పంచాయతీ అధికారులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పంచాయతీ సిబ్బంది తరలించేందుకు చర్యలు చేపట్టారు. మృతుడి వివరాలు ఇంకా తెలియరాలేదని, ఘటనపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం.

# సిపిఐ ఆధ్వర్యంలో జీపుయాత్రను జయప్రదం చేయండి

**బుక్కరాయసముద్రం ఆగస్టు 2 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లడుతున్న నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి

కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక పాలనను నిరీక్షించండి, ఆగస్టు 6 నుండి 15 వరకు అనంతపురం జిల్లాలోని శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో సిపిఐ చేపట్టే ప్రచార యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి.నారాయణస్వామి పిలుపునిచ్చారు. జీపుయాత్రను సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు జగదీష్ ప్రారంబించనున్నారు. ఈ జీపు యాత్ర బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ప్రారంభమైయి మండలంలోని వివిదగ్రామాల్లో పర్యటిస్తూ శింగనమల, నార్పల, పుట్లూరు మండలాలమీదుగా తాడిపత్రికి చేరుకుంటుంది. ఆదివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని శ్రీవాల్మీకికళ్యాణమండపంలో శింగనమలనియోజకవర్గం సిపిఐ జనరల్ బాడి సమావేశం బండారు రామాంజినేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అథితులుగా సిపిఐ అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి రాజారెడ్డి, నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో మాట్లడుతూ జిల్లాలోని ప్రాజెక్టులను పూర్తిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో రైత్యాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయకూలీల సమస్యలుపై పెద్దఎత్తున ప్రచారం చేయాలన్నారు. అనంతరం ఈ నెల 17న అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్పయాదవ్, సిపిఐ మండల కార్యదర్శి బండి రామక్రిష్ణ, పెదయ్య, మధుయాదవ్, గంగాధర్, రాముడు, కవులు రైతు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాము, చేతివృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు హరిక్రిష్ణ, ఏపిమహిళాసమాఖ్య అధ్యక్షులు పార్వతి, తోపాలు పలువును నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అండర్-14 ఎంపికకు అనూహ్య స్పందన

### - 435 మంది క్రీడాకారులు

**అనంతపురం సిటీ, ఆగస్టు 2 ప్రభాతవార్త**



బౌలింగ్ చేస్తున్న క్రీడా కారులు

ఆర్డిటి క్రీడా మైదానంలో నిర్వహించిన ఏడిసిఏ అండర్-14 జిల్లా జట్టు ఎంపికకు క్రీడా కారుల నుంచి అనూహ్య స్పందన లభించింది. అండర్-14 జిల్లా జట్టు ఎంపికు 435 మంది క్రీడా కారులు హాజరయ్యారు. సెలక్షన్ కమిటీ చైర్మన్‌తోపాటు సభ్యులు ఏడిసిఏ ప్రతినిధులు క్రీడా కారుల ఎంపికను పర్యవేక్షించారు. క్రీడా కారులకు బ్యాటింగ్, వికెట్ కీపింగ్, బౌలింగ్‌ల సామరా ్థ్యన్ని పరిశీలించారు. ప్రతిభ కనబర్చిన క్రీడా కారుల నుంచి ఎంపిక చేయనున్నారు. కార్యక్రమంలో సెలక్షన్ కమిటీ చైర్మన్ ప్రసన్న, సభ్యులు మధన్, భార్గవ్, మహ్మద్, ఏడిసిఏ సభ్యులు చంద్రమోహన్‌రెడ్డి, మహేశ్వర్, అహ్మద్ రఫిలతోపాటు సీనియర్ క్రీడాకారులు, ఏసిఏ కోచ్‌లు పాల్గొన్నారు.

# సూపర్ సెంచురీతో చిత్తూరును ఆదుకున్న తేజారెడ్డి

**అనంతపురం సిటీ, ఆగస్టు 2 ప్రభాతవార్త**




సెంచురీ సాధించిన తేజా రెడ్డి

ఆర్డిటి క్రీడా మైదానం వేదికగ ఆజరుగుతున్న ఏసిఏ సౌత్‌జోన్ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నీలో తేజా రెడ్డి సెంచురీ సాధించి చిత్తూరు జట్టును ఆదుకున్నారు. రెండో సెషన్స్‌లో భాగంగా ఆర్‌సిజి మైదానంలో చిత్తూరు-కడప జట్ల మధ్య మ్యాచ్ నిర్వహించారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న చిత్తూరుజట్టుతొలి ఇన్నింగ్స్‌లో 70 ఓవర్లలో 337 పరుగులు సాధించి ఆల్ ఔట్ అయింది. చిత్తూరు జట్టులో తేజా రెడ్డి 101 బంతుల్లోనే 13 ఫోర్లు, నాలుగు సిక్సలతో 104 పరుగులు సాధించగా మోనిష్ అతనికి తోడుగా నిలిచి 142 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్సులతో 91 పరుగులు సాధించగా ధరణికుమార్‌నాయుడు 48 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సులతో 58 పరుగులు సాధించారు. కడప బౌలర్లలో పటాన్ షరీఫ్ 3 వికెట్లు, చెన్నారెడ్డి 2, వరుణ్ తేజా రెడ్డిలు 2 వికెట్లు సాధించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన కడప జట్టు 12 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 40 పరుగులను సాధించింది. అదే విధంగా ఏసిజి గ్రౌండ్‌లో కర్నూలు, నెల్లూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కర్నూలు జట్టు 251 పరుగులకు ఆల్ కాగా అనంతరం బ్యాటింగ్ చేసిన నెల్లూరు జట్టు 3 వికెట్లు కోల్పోయి 118 పరుగులు సాధించింది. ఆయా మ్యాచ్‌లను ఏసిఏ ప్రతినిధులతోపాటు ఏడిసిఏ ప్రతినిధులు పర్యవేక్షించారు.

# తెలుగు భాష పరిరక్షణ మనందరి బాధ్యత

### - అపుస్మా ఆధ్వర్యంలో "తెలుగు వెలుగు" శిక్షణా కార్యక్రమం విజయవంతం




కార్యక్రమానికి హాజరైన అపుస్మా నేతలు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అనైడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (అపుస్మా) అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఆర్‌ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన "తెలుగు వెలుగు-తెలుగు మన భాష, తెలుసుకోవడం మన బాధ్యత" అనే ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 100 ప్రైవేట్ పాఠశాలల నుండి 620 మంది ఉపాధ్యాయులు, కరస్పాండెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ శిక్షకులు భాస్కర్ రాజు, అశ్విని ఉపాధ్యాయులకు తెలుగు, ఇంగ్లీష్ భాషల బోధనలో ప్రస్తుతం ఎదురవుతున్న సమస్యలు, విద్యార్థుల్లో చదవడం, రాయడం, ఉచ్చారణ నైపుణ్యాలను మెరుగుపరిచే వినూత్న బోధనా పద్ధతులను సులభంగా వివరించారు. ముఖ్యంగా ప్రాథమిక స్థాయి విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్ పాఠ్యపుస్తకాలను సరళమైన, ఆసక్తికరమైన విధానంలో బోధించే విధానాలపై ప్రత్యక్ష శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి వెంకటస్వామి, అపుస్మా జిల్లా అధ్యక్షులు కె.సుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి రవిశంకర్ ప్రసాద్, గౌరవాధ్యక్షులు నాయుడు, రాష్ట్ర కోఆర్డినేటర్ కె.పుల్లారెడ్డి, జోనల్ డిసిప్లినరీ కమిటీ సభ్యుడు నాగరాజు, నగర అధ్యక్షుడు శశిభూషణ్, నగర కార్యదర్శి అన్వర్ బాషా, సుగుణాకర్, కరుణాకర్, మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఇక్బాల్, జలీల్, శ్రీనివాసరెడ్డి తదితరులు, జిల్లాలోని పలువురు పాఠశాలల కరస్పాండెంట్లు, విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో నిర్వాహకులు పాల్గొన్న ఉపాధ్యాయులు, కరస్పాండెంట్లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో విద్యా ప్రమాణాల పెంపు కోసం ఇలాంటి మరిన్ని శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

# 9న ఒంగోలులో జరుగు మాదిగ ఉద్యోగుల జాతీయ మహాసభకు తరలిరండి

### - ఎంఈఎఫ్ రాష్ట్ర ఇన్ ఛార్జ్ దేవరపల్లి బిక్షాలు మాదిగ



మాట్లాడుతున్న ఎంఈఎఫ్ రాష్ట్ర ఇన్‌చార్జ్ దేవరపల్లి బిక్షాలు మాదిగ

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త**

ఈనెల 9న ఒంగోలులో జరగనున్న మాదిగ ఉద్యోగుల 5వ జాతీయ మహాసభకు ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి తరలిరావాలని ఎంఈఎఫ్ రాష్ట్ర ఇన్ ఛార్జ్ దేవరపల్లి బిక్షాలు మాదిగ పిలుపునిచ్చారు. మహాసభ అనంతరం ఎంఈఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో నూతన జాతీయ కమిటీని, ఏపీ, తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీలను ఎంపిక చేయడం జరుతుందని అన్నారు. జాతీయ మహాసభ ద్వారా సంఘాన్ని మరింత బలోపేతం చేసేదిశగా సంస్థాగత పునర్నిర్మాణం చేయడానికి కార్యాచరణ రూపొందించడం జరుగుతుంది. ఈసభకు ఉద్యోగుల సమీకరణలో భాగంగా ఆదివారం అనంతపురంలోని ఉపాధ్యాయ భవన్‌లో ఉమ్మడి జిల్లా ఎంఈఎఫ్ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఈఎఫ్ అనంతపురం జిల్లా మాజీ అధ్యక్షులు మన్నెపాకుల రమేష్ గారు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎంఈఎఫ్ రాష్ట్ర ఇన్ ఛార్జ్ శ్రీ దేవరపల్లి బిక్షాలు మాదిగ, అతిథులుగా ఎంఈఎఫ్ జాతీయ నేతలు బండారు శంకర్, సాకే అమర్ నాథ్, రాష్ట్ర నేతలు ఎల్లప్ప గారి గంగాధర్, సాకేత్ మధుసూదన్, శివకుమార్, హనుమంత రావు, గూనివండ్ల నాగేంద్ర నాథ్, దేవగుడి రంగయ్య, ఉలవల నాగరాజు, అశోక్ కుమార్, మీసాల నాగభూషణ, దేవర పుల్లన్న, శ్రీనివాసులు, కేపీ నగేష్, టి.లక్ష్మణ్, ఎర్రిస్వామి, వన్నూరు స్వామి, రవిశంకర్, పి.శ్రీహరి, పి.శంకర్, మల్లికార్జున, చిరంజీవి, పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో సంకష్టహర చతుర్థి

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త**



సంకష్టహర చతుర్థి నిర్వహిస్తున్న దృశ్యం

నగరంలోని హెచ్‌ఎల్‌సి కాలనీలోని శ్రీ కొల్హాపురి మహాలక్ష్మి అమ్మవారి సన్నిధానంలో సంకష్టహర చతుర్థి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సంకష్టహర పురస్కరించుకొని ఆది దేవునికి ప్రీతి అయినా గరిక కుడుములు జిల్లేడు పూలతో పూజలు పురోహితులు పుబ్బరాజు విజయకుమార్ నిర్వహించారు. మంగళహారతి అనంతరం భక్తులకు విజయ్ కుమార్ ప్రసాదం వితరణ చేశారు. కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, నాగభూషణం, చంద్రశేఖర్, బాబు జయచంద్ర రెడ్డి, నాగప్రసాద్, ఆనంద్ కుమార్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన భక్తులు

# గ్రామస్థాయిలో విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరిస్తాం

### - జిల్లా కన్వీనర్ విబి భాస్కర్ బాబు



ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా కన్వీనర్ విబి భాస్కర్ బాబును సన్మానిస్తున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, ఆగస్టు 02 ప్రభాతవార్త**

గ్రామస్థాయిలో అన్యాయం అవుతున్న పేద విశ్వబ్రాహ్మణులని వారి సమస్యలను ఎలుగెత్తి చాటాలన్న ఆలోచనతో ఉమ్మడి జిల్లా మొత్తం అన్ని నియోజకవర్గాలకు బలమైన జిల్లా నాయకత్వాలు కావలసిన అవసరం ఉందని విశ్వబ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా సీనియర్ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, అనంతపురం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం ధర్మకర్తలు బ్రహ్మశ్రీ పేరుసోమల గురు ప్రసాద్ ఆదేశాల మేరకు విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించగా ఆలయ గౌరవాధ్యక్షులు ఎస్ఆర్ నాగభూషణం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షులు ధనలకోట వాసు, రాష్ట్ర కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తాటికొండ రంగబాబు, జిల్లా పరిశ్రమల కేంద్రం ప్రమోషన్ ఆఫీసర్ యశ్వంత్, ఉమ్మడి జిల్లాలోని వివిధ నియోజకవర్గాల మండలాల మాజీ అధ్యక్ష కార్యదర్శులు, సీనియర్ నాయకులు, తదితరులు హాజరయ్యారు. జిల్లాలోని విశ్వబ్రాహ్మణ పంచ వృత్తిదారులు ఉమ్మడి అనంతపురం జిల్లా కన్వీనర్‌గా వీబి భాస్కర్ బాబును, విశ్వ బ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకులు పేరుసోముల గురు ప్రసాద్, ఎస్ఆర్ నాగభూషణం సమక్షంలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా విబి భాస్కర బాబు మాట్లాడుతూ.. తనకు ఇచ్చిన పెద్దలందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏపిటెట్-2026పై అవగాహనా తరగతులు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త**

టెట్‌లో పాల్గొనే ఉపాధ్యాయుల కోసం ఒక రోజు ఉచిత అవగాహన తరగతులను స్థానిక నేతాజీ స్కూలులో టెట్‌కు సంబంధించిన సమగ్ర సమాచారం, పరీక్ష విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. స్థానిక నగర పాలక నేతాజీ ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటలకు నుండి మధ్యాహ్నం 2.30 నిమిషాల వరకు శిక్షణ, మాక్ టెస్ట్ ఉపాధ్యాయులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు నాగరాజు, జనరల్ సెక్రటరీ పుల్లయ్య మరియు రిసోర్స్ ఉపాధ్యాయులు నాగేంద్ర, బసవరాజు, జయన్న, రంగ స్వామి, సురేంద్ర, శివ ప్రసాద్ నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను ఎటిపి ఈఎల్‌టి ఫోరం నిర్వహించింది.

# ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్డి సంఘం నాయకులు

**అనంతపురం వైద్యం ఆగస్టు 2 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ప్రాంతీయ కార్యాలయాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగలకుంట నరేష్ కుమార్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. కార్యాలయ ప్రారంభోత్సవం తదనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం ముఖ్య నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని, రెడ్ల హక్కుల కోసం, ఐక్యత కోసం మరియు సమస్యల పరిష్కారం కోసం గత దశాబ్ద కాలంగా నిరంతరం పోరాడుతోందని తెలిపారు. . సమస్యల పరిష్కారం: రెడ్లు తమకు ఎదురయ్యే ఏవైనా సమస్యలను ఈ నూతన ప్రాంతీయ కార్యాలయానికి వచ్చి తెలియజేయవచ్చని, ఆ సమస్యల పరిష్కారానికి సంఘం నాయకులు శాయశక్తులా కృషి చేస్తారని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో లక్షల సంఖ్యలో రెడ్లు ఉన్నప్పటికీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు రెడ్డి కార్పొరేషన్ కు పాలకవర్గాన్ని కూడా ఏర్పాటు చేయలేని దుస్థితిలో ఉందని విమర్శించారు. వెంటనే రెడ్డి కార్పొరేషన్ను ఏర్పాటు చేసి పాలకవర్గాన్ని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వినతులు: వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలని, అలాగే రెడ్డి కాంట్రాక్టర్ల పట్ల ఉద్యోగుల పట్ల ప్రభుత్వం సానుకూల వైఖరితో వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు పాటిల్ రామకృష్ణారెడ్డి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షులు సుహాసిని రెడ్డి రాష్ట్ర సలహాదారు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆ 24 మందిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

**మొదటిపేజీ తరువాయి...** నమోదైన కేసులపై కూడా ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వైఎస్ఆర్‌సిపికి చెందిన 24 మందిని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఆ24మందిమినహాయించి ఎవరైనాపోటీ చేయవచ్చని, అయితే ఆ24మందిమాత్రం తమచర్యలకు మూల్యం చెల్లించుకోవాల్సిందేనని వ్యాఖ్యానించారు. తమ కుటుంబసభ్యులపై నమోదైన కేసులను ప్రస్తావిస్తూ, కనీసం నడవలేనిస్థితిలోఉన్న తమ వదినపై కూడా కేసు నమోదు చేయడం ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. ఈ నెల 11న తమ కుటుంబసభ్యులతో కలిసి అనంతపురంకోర్టుకు హాజరుకావాల్సిఉందని తెలిపారు. కుటుంబాలతో కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తే ఎలా ఉంటుందో ఆలోచించాలని జె.సి ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తాను, తన కుమారుడు జైలు జీవితం కూడా చూశామన్నారు. అయినప్పటికీ ఆ 24 మందిని వదిలిపెట్టబోమని, వారిలో కొందరికి మొదటి రౌండ్ పూర్తయిందని, ఇంకా కొన్ని రౌండ్లు మిగిలి ఉన్నాయని వ్యాఖ్యానించారు. చివరగా, "మీరు రేపు వచ్చి కొడతామని అంటున్నారు.. మేము ఈ రోజే చేసి చూపిస్తున్నాం, మీరు చేస్తే తప్పు కాదు, మేము చేస్తే తప్పా?" అంటూ జె.సి వ్యాఖ్యానించారు.

# సేవా కార్యక్రమాలకు పునరంకితం కండి

### - లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 316జె క్యాబినెట్ ప్రమాణ స్వీకార మహాసభ



లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 316జె క్యాబినెట్ ప్రమాణ స్వీకార మహాసభ కార్యక్రమంలోని దృశ్యాలు

**అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త బ్యూరో**

లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 316జె నూతన 2026-27 లయనిస్టిక్ సంవత్సరానికి సంబంధించిన జిల్లా క్యాబినెట్ ప్రమాణ స్వీకార మహాసభ ఆదివారం గుత్తిలోని విరూపాక్ష రెడ్డి కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన జిల్లా గవర్నర్ డా.ఎం.విరూపాక్షరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా క్యాబినెట్ సభ్యులు, జోన్ చైర్‌పర్సన్‌లు, రీజియన్ చైర్‌పర్సన్లు, క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు మరియు ఇతర పదాధికారులు ప్రమాణ స్వీకారం పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ మదన్‌గోపాల్ ఇన్స్టాలేషన్ ఆఫీసర్‌గా ప్రమాణ చేయించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి లయన్స్ నాయకులు, సభ్యులు, సామాజిక సేవకులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరోగ్యం, నేత్ర సంరక్షణ, విద్య, యువజనాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, రక్తదానం, గ్రామీణాభివృద్ధి, మానసిక ఆరోగ్య అవగాహన వంటి రంగాల్లో సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. సమాజ సేవలో విశిష్ట సేవలందించిన లయన్స్ సభ్యులు, స్వచ్ఛంద సేవా సంస్థలను సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ డా.ఎం.విరూపాక్షరెడ్డి మాట్లాడుతూ, "వి సర్వ్" అనే లయన్స్ నినాదాన్ని ఆచరణలో చూపుతూ ప్రజలకు మరింత చేరువయ్యే సేవా కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా విస్తరింపజేస్తామని తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ప్రముఖ రచయిత, గాయకుడు ప్రజా వాగ్గేయకారుడు తెలంగాణ శాసనమండలి సభ్యులు గోరటి వెంకన్న హాజరయ్యారు, వెంకన్న మాట్లాడుతూ..రాయలసీమలో ప్రేమ ఆప్యాయతకు కరువు లేదని, ఈ ప్రాంతం వ్యక్తులు ప్రతిభ కలవారని యోచనాశీలురని కొనియాడారు. మెరుగైన పౌర సమాజ నిర్మాణంలో ప్రతి లయన్ సభ్యుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. మనోబంధు అంబులెన్స్ ఆవిష్కరణ సోనియా బేడీ, అంబటి సుధాకరరెడ్డి, పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ మదన్ గోపాల్ మనోబంధు సమన్వయకర్తలు డా యం.సురేష్ బాబు, యం.శశికళ, శ్రీ కృష్ణ రెడ్డి, బాల సురేష్, నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పభుత్వాసుపత్రికి బెడ్స్, బ్లాంకెట్స్, తోపుడు బండ్లు, గ్రైండర్లు, క్యాన్సర్ నివారణ కార్యక్రమాల కోసం ఇప్పటివరకు రూ.17లక్షలు వ్యయం చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది రూ.22 లక్షలతో విద్యార్థినులకు ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు. జాతీయ సేవా కార్యక్రమాల్లో విశేష సేవలందించిన మనోబంధు జిల్లా సమన్వయకర్తలను ప్రశంసాపత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు.



# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**మొదటిపేజీ తరువాయి...** ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్‌ఎస్, రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్‌ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు.

# బళ్లారిలో స్టీల్ సిటీ రన్ పరుగులో పాల్గొన్న 5335 మంది రన్నర్స్



స్టీల్ సిటీ రన్ లో పాల్గొన్న వందలాది మంది యువకులు

**బళ్లారి, ఆగస్టు 2 ప్రభాతవార్త:**

బళ్లారి సైక్లిస్ట్స్ అండ్ రన్నర్స్ ఫౌండేషన్ (బి సి ఆర్ ఎఫ్), జిందాల్ స్టీల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఖిజిందాల్ స్టీల్ సిటీ రన్2026ఖి ఐదవ ఎడిషన్ ఆదివారం ఉదయం ఖివిజ్డమ్ ల్యాండ్ స్కూల్‌ఖి ప్రాంగణం నుండి ప్రారంభమైంది. మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి, జిందాల్ స్టీల్ కంపెనీ సీఈఓ మురుగన్, మేయర్ పి. గడెప్ప మరియు ఇతర ప్రముఖులు ఈ మారథాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 3, 5, 10, 16 కిలోమీటర్ల విభాగాలలో జరిగిన ఈ పరుగు పందెంలో కర్ణాటకతో సహా వివిధ రాష్ట్రాల నుండి మొత్తం 5,335 మంది పోటీదారులు పాల్గొన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు శారీరక దృఢత్వంపై అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన ఈ క్రీడా ఉత్సవానికి ఔత్సాహికుల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన సమాజనిర్మాణానికి ఇటువంటి మారథాన్‌లు స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గత ఐదేళ్లలో ఖిస్టీల్ సిటీ రన్‌ఖి కర్ణాటకలో ఒక ప్రతిష్టాత్మక ఫిట్‌నెస్ కార్యక్రమంగా ఎదిగిందని బి సి ఆర్ ఎఫ్ అధ్యక్షుడు డా. తిప్పారెడ్డి పేర్కొన్నారు. ఈసారి మొదటిసారిగా 16 కిలోమీటర్ల ఖిటైమ్డ్ రన్‌ఖి నిర్వహించడం విశేషమని ఆయన తెలిపారు. వివిధ వయసుల విభాగాలలో విజేతలకు మొత్తం ..7 లక్షలకు పైగా నగదు బహుమతులు, ట్రోఫీలు మరియు ధృవీకరణ పత్రాలను అందజేశారు. పోటీదారులకు టీ షర్టులు, ఫినిషర్ మెడల్స్, ఈసర్టిఫికెట్లు, భోజనం, తాగునీరు మరియు వైద్య సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో బళ్లారి జిల్లా పోలీసులు, ఆరోగ్య శాఖ, హోమ్ గార్డ్ సిబ్బంది, 300 మందికి పైగా స్వచ్ఛంద కార్యకర్తలు, పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. 70 ఏళ్ల సులోచన 5 కిలోమీటర్ల పరుగును విజయవంతంగా పూర్తి చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. బళ్లారిలో క్రీడా ఉత్సాహం, ఆరోగ్య అవగాహన మరియు సామాజిక భాగస్వామ్యం పరంగా ఖిజిందాల్ స్టీల్ సిటీ రన్ 2026ఖి మరో విజయవంతమైన ఘట్టంగా నిలిచింది.

**CHANGE OF NAME**

I, **U. SREENIVAS** S/o Uppu. Venkateswarlu H. No : 19-3-42, Raninagar, Anantapuram City & Dist, AP: 515001. I have Change my son name and father name and date of birth **Uppu Vikas S/o Uppu Sreenivas** date of birth : **08/04/2011** (Old). Here after my son name and father name and date of birth **UPPU VIKAS RAJ, S/o U. SREENIVAS** date of birth : **08/04/2012** (NEW)

# సంక్షేమంతో పాటు అభివృద్ధే లక్ష్యం

**- రూ.4.47 కోట్లతో 11 కి.మీ. రహదారికి భూమిపూజ చేసిన మంత్రి సవితమ్మ**

**- ఎన్నికల ప్రచారంలో మాటిచ్చా నిలబెట్టుకుంటున్న...మంత్రి సవితమ్మ**



జెసిబి యంత్రంపై మంత్రి సవితమ్మ.



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి

**గోరంట్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త**

ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, రాష్ట్రంలోని ప్రతి మారుమూల గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోరంట్లలోని కదిరి మెయిన్ రోడ్డు నుండి కొలిపల్లి గ్రామం వరకు దాదాపు 4.47 కోట్ల రూపాయల వ్యయంతో 9 గ్రామాల మీదుగా దాదాపు 11 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి ఆదివారం మంత్రి సవితమ్మ భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ సాస్కీ నిధులతో 20 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. అలాగే గోరంట్ల మండలంలో దాదాపు 13 కోట్ల వ్యయంతో పలు రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు.. గ్రామాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్ ట్యాంకుల నిర్మాణం కూడా చేపడుతున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, కూటమి ప్రభుత్వం మాత్రం సంక్షేమంతో పాటు సమగ్ర అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. త్వరలో కొత్త పెన్షన్ల మంజూరు చేయడంతో పాటు అర్హులందరికీ గృహాల కల్పన దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో తొమ్మిది సార్లు బస్సు ఛార్జీలు పెంచారని, అయితే కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. తాగునీటి సమస్యల పరిష్కారంతో పాటు సాగునీటి సౌకర్యాల మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నామని, కాలువల మరమ్మతులు, ఇరిగేషన్ పనులను వేగవంతంగా చేపడుతున్నామని పేర్కొన్నారు. అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. కూటమి నాయకులను ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వివరించాలని మంత్రి సవితమ్మ పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన పనులు, ప్రస్తుత ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి అభివృద్ధికి ప్రజలు మరోసారి మద్దతు ఇవ్వాలని మంత్రి సవితమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గురువుల మార్గ దర్శకత్వం.. విద్యార్థుల కృషి కలిసి వస్తే గొప్ప విజయాలు సాధించవచ్చు

**- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**



దివ్యాజ్ఞనందగిరిస్వామిని దుశ్శాలువాతో సన్మానిస్తున్న ఎమ్మెల్యే కందికుంట



10 పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం, జ్ఞాపికలు అందజేస్తున్న కుల గురువులు, ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, ఆగస్టు 2 ప్రభాతవార్త**

గురువుల మార్గ దర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం విద్యార్థుల కృషి కలిసి వస్తే గొప్ప విజయాలు సాధించ వచ్చని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం కర్ణాటక రాష్ట్రం దొడ్డబళ్లాపురం సమీపంలోని తపసి హళ్లిలో వెలసిన శ్రీపుష్పాండజ మహర్షి ఆశ్రమంలో తొగటవీర క్షత్రియ కుల గురువులు దివ్యాజ్ఞానానంద గిరి స్వామి ఆధ్వర్యంలో భక్తి శ్రద్దల మధ్య గురు మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆశ్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్వామివారు, ఆశ్రమ ప్రతినిధులు, కుల పెద్దలు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు అందుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎస్ఎస్‌సి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాలు, నగదు ప్రోత్సాహకాలు, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. నేటి విద్యార్థులు రేపటి భారత నిర్మాణ శిల్పులు అని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణ, అంకిత భావంతో ముందుకు సాగాలన్నారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజ పురోహాతికి ఎంతో అవసరమని ఇటువంటి గురువందన కార్యక్రమాలు భారతీయ సంస్కృతి, గురుశిష్య పరంపర గొప్పతనాన్ని చాటి చెబుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు తొగటవీర క్షత్రియ సంఘ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గొంగటిపల్లి చెరువులో అక్రమ మట్టి దందా..!

**- యంత్రాలతో మట్టి తరలిస్తున్న అక్రమార్కులు - పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు - సమగ్ర విచారణ జరిపించాలని స్థానికుల డిమాండ్**



మట్టిని ట్రాక్టర్లలో లోడ్ చేస్తున్న దృశ్యం

**లేపాక్షి, ఆగస్టు 2 ప్రభాతవార్త**

లేపాక్షి మండలం గొంగటిపల్లి చెరువు అక్రమ మట్టి తవ్వకాలకు నిలయంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా చెరువులో భారీ యంత్రాలను ఉపయోగించి మట్టిని అక్రమంగా తవ్వి తరలిస్తున్నా సంబంధిత శాఖ అధికారులు కనీసం కన్నెత్తి కూడా చూడకపోవడంపై స్థానిక ప్రజలు, రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువు ప్రాంగణం నుంచి రోజువారీగా ట్రాక్టర్లు, టిప్పర్లలో మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళుతున్నా పట్టించుకోవడం లేదని, వారి ఉదాసీనత అక్రమార్కులకు వరంగా మారిందని వాపోతున్నారు.

**ప్రభుత్వ ఆదాయానికి గండి :**

ఎటువంటి అనుమతులు లేకుండా జరుగుతున్న ఈ మట్టి తవ్వకాల వల్ల ఒకవైపు సహజ వనరులు తరిగిపోవడం కాకుండా, మరోవైపు ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం గండి పడుతోంది. అధికారుల మామూళ్ల మత్తు వల్లే ఈ దందా బహిరంగంగా సాగుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలి :**

గొంగటిపల్లి చెరువులో జరుగుతున్న అక్రమ తవ్వకాలపై రెవెన్యూ, నీటిపారుదల శాఖల ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వ వనరులను దోచుకుంటున్న అక్రమార్కులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# స్టాఫ్ నర్స్ ల విధుల్లోకి ఏఎన్ఎంలు

## అక్రమ డిప్యూటేషన్లతో వైద్య సేవల్లో ఇబ్బందులు

**శ్రీ సత్యసాయి జిల్లా, ఆగస్టు 02, ప్రభాతవార్త ప్రతినిధి**

శ్రీసత్యసాయి జిల్లాలో వైద్యఆరోగ్యశాఖలో పలువురు స్టాఫ్ నర్సులు అక్రమ డిప్యూటేషన్లు చేయించుకోవడం ద్వారా వారి విధుల్లోకి ఏఎన్ఎంలను బలవంతంగా పని చేయిస్తుండడంపట్ల తీవ్రవిమర్శలువ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా అక్రమడిప్టేషన్స్ వల్ల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించుటకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది చాలాఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రోజు సుమారు 50 నుండి 100 మంది రోగులు వస్తుంటారు. వీరికి చికిత్స చేయడానికి ఇద్దరు డాక్టర్లు తోపాటు ముగ్గురు స్టాఫ్ నర్సస్ ఉంటారు కానీ కొన్ని ఆరోగ్య కేంద్రాల్లో ముగ్గురు స్టాఫ్‌నర్సులు ఉన్నప్పటికీ వారిలో ఒకరిని వారికి నచ్చిన చోటికి అక్రమ డిప్యూటీషన్ వేయడం వల్ల మూడు షిఫ్టులు పనిచేయవలసినవారు రెండుసిఫ్టులలో 12గంటలు పని చేయాల్సిన పరిస్థితి ఉండడంతో ఆడ్యూటీలకు అర్హులుకానీ స్థానిక ఏఎన్ఎంలను బలవంతంగా స్టాఫ్‌నర్స్ డ్యూటీకి వినియోగించుకుంటున్నారు. గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించ వలసిన ఏఎన్ఎంలతో కానీ అందుకువిరుద్ధంగా వారిని స్టాఫ్‌నర్స్ విధులు నిర్వహించాలని వైద్యాధికారులు, జిల్లాఅధికారులు ఒత్తడిచేసి స్టాఫనర్స్ నిర్వర్తించాల్సిన ఓపిడ్యూటీలను వీరిద్వారా చేయిస్తున్నారు. ఇదిలాఉండగా సెలవురోజులలో డాక్టర్లుకచ్చితంగా హాఫ్‌డే పనిచేయాల్సిఉండగా వారు హాజరుకాకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలప్రకారం స్టాఫ్‌నర్స్ వారివిధులను వారేనిర్వహించాలని ఉన్నప్పటికీ దీనికి భిన్నంగా పుట్టపర్తి ప్రాథమిక కేంద్రంలో ముగ్గురు స్టాఫ్ నర్సులు ఉన్నప్పటికీ మరొక ఏఎన్ఎం ను విధులకు వినియోగించుకుంటున్నారు. అదేవిధంగా వెంగళమ్మ చెరువు ప్రాథమిక కేంద్రంలోలో ముగ్గురు స్టాఫ్‌నర్స్‌లుఉండగా వారిలోఒకరిని కదిరిడివిజన్లోని తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అక్రమ డిప్యూటేషన్ వేశారన్న విమర్శలు ఉన్నాయి. అందువల్ల ఇక్కడ ఉన్న స్టాఫ్ నర్స్ ఇద్దరికీ పనిభారం పడుతుంది. దీంతో గ్రామాల్లోఅందవలసిన ఆరోగ్యసేవలు కుంటుపడుతున్నాయని ప్రజలు తెలియజేస్తున్నా రు.అందువల్ల ఈ అక్రమ డెప్యూటేషన్ రద్దుచేసి ఎవరి విధులు వారు నిర్వర్తించేవిధంగా చర్యలుతీసుకోవాల్సిందిగా జిల్లావైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు కోరుకుంటున్నారు.

# అమృత్‌సర్‌లోని శ్రీ రామ్ తీర్థ్ మందిర్‌లో ప్రత్యేక ప్రార్థనలు



వాల్మీకి విగ్రహం వద్ద ఎంపి అంబికా లక్ష్మినారాయణ

**అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త బ్యూరో**

అమృత్‌సర్‌లోని పవిత్ర శ్రీరామ్ తీర్థ్ మందిర్‌ను అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలోని బంగారు తాపడంతో అలంకరించిన మహర్షి వాల్మీకి దివ్య విగ్రహాన్ని దర్శించుకోవడం ఎంతో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిందని ఆయన తెలియజేశారు. మహర్షి వాల్మీకి మహిమాన్విత స్మృతులను చిరస్థాయిగా చాటిచెప్పే ఈ పవిత్ర క్షేత్రం భక్తులకు విశేష ఆధ్యాత్మిక ప్రశాంతతను అందిస్తుందన్నారు. పవిత్ర క్షేత్రంలో, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వాల్మీకి సమాజం ఎన్నో సంవత్సరాలుగా కోరుకుంటున్న వాల్మీకులకు ఎస్టీ హోదా కల్పించే అంశంపై సానుకూల పరిణామాలు చోటుచేసుకుని, మనందరి ఆకాంక్ష నెరవేరాలని భగవంతుడిని హృదయపూర్వకంగా ప్రార్థించినట్లు ఆయన తెలియజేశారు. ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని శ్రీరాముని, మహర్షి వాల్మీకి ఆశీస్సులు కోరుకున్నట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

# క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాం

**- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



క్రీడాకారులకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం అందజేసిన దృశ్యం

**గుత్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడల్లో ఆసక్తి కనబరుస్తున్న వారికి తమ వంతు కర్తవ్యంగా ప్రోత్సాహం అందిస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్పష్టం చేశారు. స్థానిక సాయి స్పోర్ట్స్ తైక్వాండో అకాడమీకి ఆదివారం ఆయన 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పరికరాలను కొనుగోలు చేసి విద్యార్థులకు మంచి శిక్షణ ఇవ్వాలని ప్రధాన కోచ్ సాయితేజకు సూచించారు. క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అనంతరం క్రీడాకారులను అభినందించారు.

# ఆరునెలల పాటు కచ్చితంగా తల్లిపాలు ఇవ్వాలి

**- తల్లిపాల ప్రాధాన్యంపై అవగాహన**

**- కిమ్స్ సవీర ఆధ్వర్యంలో వాక్ థాన్**



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది

**అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త బ్యూరో**

తల్లిపాలతోనే శిశువుకు నాణ్యమైన భవిష్యత్తు అందుతుందని అన్నారు కిమ్స్ సవీర హాస్పిటల్ పీడియాట్రీషన్ డాక్టర్.ఏ.మహేష్ అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని కిమ్స్ సవీర హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన తీసుకరావడానికి వాక్ థాన్ నిర్వహించారు. ఈ వాక్ థాన్ టవర్ సర్కిల్ నుండి సప్తగిరి సర్కిల్ వరకు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిపాలపై అవగాహన పెంచడంతో పాటు తల్లులకు కుటుంబ సభ్యులు, వైద్యులు, సమాజం నుంచి అవసరమైన సహకారం అందేలా చైతన్యం కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. తల్లిపాల విజయవంతమైన అమలుకు ఇప్పటికే ఫలితాలిచ్చిన విధానాలను మరింత బలోపేతం చేయడంతో పాటు వైద్యులు, కుటుంబ సభ్యులు, కార్యాలయాలు, సమాజం కలిసి తల్లులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిపాల అవగాహన వాక్‌థాన్‌లో ప్రసూతి వైద్యులు, నియోనటాలజిస్టులు, చిన్నపిల్లల వైద్యులు, నర్సులు, లాక్టేషన్ కన్సల్టెంట్లు, ఆస్పత్రి సిబ్బంది, గర్భిణులు, చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారం రోజుల పాటు గర్భిణులు, బాలింతలు, కుటుంబ సభ్యులకు తల్లిపాలపై శాస్త్రీయ అవగాహన కల్పించే పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కన్సల్టెంట్ పీడియాట్రీషన్ డా. శ్వేత మాట్లాడుతూ.. గర్భధారణ సమయంలో తల్లిపాలపై కౌన్సెలింగ్, శిశువుకు సరైన విధంగా పాలు పట్టించే పద్ధతులపై ప్రత్యక్ష ప్రదర్శనలు ఇస్తున్నామన్నారు. పుట్టిన తర్వాత తొలి ఆరు నెలలు శిశువుకు పూర్తిగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం అనుబంధ ఆహారంతో పాటు రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువకాలం తల్లిపాలు కొనసాగించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గైనకాలజిస్టులు డా.సురేఖ, డా.శృతిలు మాట్లాడుతూ.. శిశువు ఆరోగ్యానికి తల్లిపాలు తొలి పెట్టుబడి. ఇవి శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంచి, మెదడు ఎదుగుదలకు దోహదపడతాయి. అలాగే తల్లి-బిడ్డల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తాయి. చాలామంది తల్లులు తల్లిపాలు ఇవ్వాలని కోరుకున్నప్పటికీ సరైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం అవసరం అవుతుంది. ప్రతి తల్లి ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో తన బిడ్డకు తల్లిపాలు అందించేలా సమాజంలో సహాయక వాతావరణాన్ని ఏర్పరచడమే ఈ కార్యక్రమం లక్ష్యం" అని అన్నారు.

# పెనుకొండలో విద్యకు పెద్దపీట వేస్తున్నాం..

**- ఉత్తీర్ణతలో పెనుకొండను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలి..**

**- బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం..**

**- ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాల ప్రారంభోత్సవంలో మంత్రి సవిత..**





ఎంజెపి బాలుర గురుకుల పాఠశాలను ప్రారంభిస్తున్న మంత్రి సవిత ,సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

**పెనుకొండ ఆగస్టు 2 ప్రభాతవార్త**

పెనుకొండలో విద్యకు పెద్దపీట వేస్తున్నామని, ఉత్తీర్ణతలో విద్యార్థులు పెనుకొండను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచితే అదేనాకు విద్యార్థులు ఇచ్చిన పెద్దగిఫ్ట్ అని మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ పట్టణంలో ఆదివారం నూతన ఎంజెపి బాలుర గురుకుల పాఠశాలను బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్ పర్సన్ స్వప్న, ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, ఆర్డీవో ఆనంద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్, ఎంజెపి బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మంజుల లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ టిడిపి కన్వీనర్ శ్రీరాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ విద్యతోనే బీసీలకు అందలమని నమ్మిన ప్రభుత్వం తమదని, అందుకే రాష్ట్ర వ్యాప్తంగా బీసీ గురుకులాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈగురుకులాల్లో నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, రక్షణ కల్పిస్తూ బీసీలు ఉన్నత లక్ష్యంతో ప్రోత్సహిస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నామన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎందరు బిడ్డలు ఉంటే, అందరికీ రూ.13 వేల చొప్పున అందజేశామన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో కొత్తగా10 మహాత్మాజ్యోతిరావు బీసీ గురుకుల పాఠశాలలను ప్రారంభించామన్నారు. అందులో భాగంగా పెనుకొండ ఎంజెపి బాలుర గురుకుల పాఠశాలను ప్రారంభించామన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 5 నుంచి 8వ తరగతి వరకూ 250 సీట్లు భర్తీచేసేలా అడ్మిషన్లు చేపట్టామన్నారు. ఈ ఏడాది ఆరు బీసీ గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేశామని మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ నియోజకవర్గంలో పలు గురుకులాలు, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కేటాయించామని మంత్రి తెలిపారు. రూ.3 కోట్లతో కేజీవీబీ పాఠశాలను, రొద్దం, గోరంట్ల, సోమందేపల్లి లో బీసీ హాస్టళ్లను ప్రారంభించామన్నారు. త్వరలో పెనుకొండలో ఎస్సీ గురుకుల పాఠశాలలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీసీ గురుకులాల్లో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించేలా స్పోర్ట్స్ ట్రాక్ షూట్లు, బూట్లు అందజేశామన్నారు. త్వరలో స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందజేసే సౌకర్యాలను వినియోగించుకుంటూ, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టేలా కష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. ఎంజేపీ గురుకుల పాఠశాలల సీట్ల కోసం విపరీతమైన డిమాండ్ ఉందని, ఫలితాల్లో కూడా ఈ పాఠశాలలు అగ్రస్థానంలో నిలుస్తున్నాయని మంత్రి సవిత కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి హనుమయ్య, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, పట్టణ టిడిపి కన్వీనర్స్ శ్రీరాములు, జిల్లా కురువ సంఘం అధ్యక్షులు రొద్దం మాజీ సర్పంచ్ అశ్వర్థనారాయణ, మాజీ జెడ్పిటిసి నారాయణస్వామి, టిడిపి నాయకులు మాధవ నాయుడు, త్రివేంద్ర నాయుడు, బాబుల్ రెడ్డి, ఎగువగడ్డ కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ పెద్దన్న, మండల కన్వీనర్లు ఈశ్వర్ ప్రసాద్, గోవిందరెడ్డి, పెనుకొండ పట్టణ కన్వీనర్ రమణమ్మ, కో కన్వీనర్ చంద్రకాంతమ్మ, సీనియర్ బిజెపి నాయకులు రామకృష్ణ, రామాంజనేయులు, జనసేన శ్రీదేవి, ఎం జె పి సిబ్బంది , టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# శాంతియుతంగా ధర్నా చేసి తీరుతాం..!

**- ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి - తరలిరావాలని పార్టీ శ్రేణులకు వీడియో సందేశం**



వీడియో సందేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ ఆగస్టు 2 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలో సోమవారం తలపెట్టిన ధర్నాను శాంతియుతంగా చేసి తీరుతామని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం రాత్రి ఆయన పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. వై.విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ ధర్నా జరగకుండా చేయాలని కుట్రలు, కుతంత్రాలు చేస్తోందని ఇందుకోసం పోలీసులను వియోగించుకుంటోందని వాపోయారు. ప్రతిపక్ష పార్టీకు నిరసన తెలియజేసే హక్కు కూడా లేదన్నట్టు నేడు అధికార పార్టీ వ్యవహరిస్తోందన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసే అధికారం తప్పనిసరిగా ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. సుప్రీం కోర్టును కూడా గౌరవించకుండా నేటి పాలకులు వ్యవహరిస్తున్నారన్నారు. గత నెల 3వ తేదీనే ధర్నా చేయాలని నిర్ణయించుకోగా పోలీసులు వాయిదా వేసుకోవాలని కోరిన క్రమంలో వారిని గౌరవించి ఆగస్టు 3వ తేదీకు ధర్నాను వాయిదా వేయడం జరిగిందన్నారు. ఇప్పుడు మరొకసారి వాయిదా వేసుకోవాలని చెబుతున్నారని అది సాధ్యం కాదని స్పష్టం చేయడం జరిగిందన్నారు. ఏది ఏమైనా శాంతియుతంగా నిరసన తెలిపి తీరుతామన్నారు. పార్టీ శ్రేణులు వివిధ మార్గాల ద్వారా సోమవారం ఉదయం పార్టీ కార్యాలయంకు చేరుకోవాలని వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు.

# నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి

## ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్



ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్

**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు.2 ప్రభాతవార్త**

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 ,30 గంటల వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా , తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. అలాగే సోలార్ ప్యాంటును పరిశీలించారు. సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 వరకు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సిఎండి తెలిపారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా వినియోగదారులు ఈ క్రింద పేర్కొన్న నంబర్లకు కాల్ చేయవచ్చునని తెలియజేశారు. తిరుపతి: 8712652679, చిత్తూరు: 7993147979, నెల్లూరు: 08612320427, అన్నమయ్య: 9440817449 ,కడప: 0856224 2457, కర్నూలు: 7382614308 ,నంద్యాల: 7382618976, అనంతపురం: 9154790350 ,శ్రీసత్యసాయి జిల్లా 9963707847, ఈ సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# బళ్లారి రాఘవ అనంతలో జన్మించడం అదృష్టం

**బళ్లారి రాఘన స్మారక పురస్కారాలందుకున్న కళాకారులు ఆకట్టుకున్న వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర చారిత్రక నాటకం**

**అనంతపురం వైద్యం ఆగస్టు 2 ప్రభాతవార్త**

బళ్లారి రాఘవ రంగస్థల సేవలు ఆదర్శప్రాయమని, ఆయన జిల్లాలో జన్మించడం మన అదృష్టమని వక్తలన్నారు. ఆదివారం రాత్రి బళ్లారి రాఘవ 146వ జయంతి స్థానిక లలితకళాపరిషత్తులో ఘనంగా జరిగింది. ఎల్కేవి కార్యదర్శి పద్మజ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో డీఆర్వో మలోల, జేఎన్టీయూ రిజిస్ట్రార్ దుర్గాప్రసాద్, ఎల్కేపి అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది గురుప్రసాద్, ఉపాధ్యక్షులు సంగాల నారాయణస్వామి రామగోవిందసాగర్ ఆత్మీయ ఆతిథులుగా పాల్గొని బళ్లారి రాఘవ ఆదర్శప్రాయ జీవితాన్ని గురించి రంగస్థలానికి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం బళ్లారి రాఘన పురస్కారాలకు ఎంపికైన రాష్ట్రస్థాయి విభాగంలో దీసీ కృష్ణ జంగం ధర్మారావు జిల్లా విభాగంలో సోమిరెడ్డి, ఎర్రస్వామి, జేకే రామాంజనేయులు, నారాయణస్వామి, ఉంగరాల శ్రీనివాసులు, ఆముదాల ముబ్రమణ్యం, పరప్రసాద్లకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా పురస్కారాలనందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన ఖిశ్రీపోతులూరి వీరబ్రహ్మంద్రస్వామి జీవిత చరిత్ర చారిత్రక నాటకం ఆహుతులను ఆకట్టుకుంది. భూత భవిష్యత్ వర్తమాన కాలాల పరిస్థితులకు అద్దం పడుతూ సాగిన నాటకంలో నటీనటులు పోటీపడి నటించి మెప్పించారు. కార్యక్రమంలో లలితకళాపరిషత్తు కార్యనిర్వాహక సభ్యులు ఆదినారాయణరెడ్డి, శంకర్, రమణారెడ్డి, అస్లాంబాషా, శ్రీనివాసులు పాల్గొన్నారు.